TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-112 | పేజీలు:-4 | మంగళవారం 31 - 03 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## 400 కేజీల యురేనియం ఎత్తుకొచ్చేయండి?! : ట్రంప్



- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.
- అదే జరిగితే, ట్రంప్ నిప్పుతో చెలగాటం ఆడినట్లే అవుతుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇరాన్ అణు కార్యక్రమాలు చేపట్టకూడదని ఆయన పలు మార్లు స్పష్టంగా చెప్పారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అదే జరిగితే, ట్రంప్ నిప్పుతో చెలగాటం ఆడినట్లే అవుతుందని విశ్లేషకులు

## ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తాం




- రష్యాలోని అత్యంత కీలకమైన ఉస్ట్-లుగా చమురు ఎగుమతి టెర్మినల్‌పై ఉక్రెయిన్ మరోసారి డ్రోన్లతో విరుచుకుపడింది.
- గత వారం రోజుల్లో ఈ కేంద్రంపై దాడి జరగడం ఇది మూడోసారి.

రష్యాలోని అత్యంత కీలకమైన ఉస్ట్-లుగా

## మోజ్తాబా ఖమేనీ లేఖ విడుదల



- ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ కీలక ప్రకటన విడుదల చేశారు. అమెరికా చేస్తున్న దురాక్రమణ ఖండించి ఇరాన్‌కు మద్దతుగా నిలిచినందుకు ఇరాక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తబా ఖమేనీ కీలక ప్రకటన విడుదల చేశారు. అమెరికా చేస్తున్న దురాక్రమణ

## ఎస్సీ హోదాను కాదు.. కుల వ్యవస్థనే రద్దు చేయండి



- దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా రద్దు.
- దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అసహనం వ్యక్తం చేశారు.
- న్యాయవ్యవస్థ, పార్లమెంట్, రాష్ట్రపతికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మత మార్పిడి ఆధారంగా హోదాలు తొలగించడం కాకుండా, దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు

దళితులు క్రైస్తవ మతంలోకి మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అసహనం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మిగతా 2లో

## రైతులను ఆదుకునేందుకు కనీస

# మద్దతు ధర చట్టం

- శాసనసభ్యుల క్రీడా సాంస్కృతిక పోటీల ముగింపు సభలో సీఎం రేవంత్ రెడ్డి
- విపక్ష సభ్యులు వచ్చే ఏడాదైనా క్రీడా పోటీల్లో పాల్గొనాలని సూచన
- మనిషన్నాక ఎంతో కొంత కళాపోషణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.
- తెలంగాణలో ఆహార కల్తీని అరికట్టేందుకు, కల్తీ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఈగల్ , హైడ్రా తరహాలో ఒక అత్యాధునిక మరియు అత్యంత కఠినమైన వ్యవస్థను తీసుకురానున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఆహార భద్రతా చట్టాలను మరియు వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని సీఎం తెలిపారు.
- అధ్యయనం అనంతరం, పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ మాఫియాకు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

**ఇక కల్తీ మాఫియా ఖేల్ ఖతం**

**ఎంతో కొంత కళా పోషణ ఉండాలి**

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

**అక్రమ నిల్వలపై కఠిన చర్యలు..**

తెలంగాణలో ఆహార కల్తీని అరికట్టేందుకు, కల్తీ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ఈగల్ , హైడ్రా తరహాలో ఒక అత్యాధునిక మరియు అత్యంత కఠినమైన వ్యవస్థను తీసుకురానున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మీడియాతో జరిపిన చిట్‌చాట్‌లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న ఆహార భద్రతా చట్టాలను




## ఆందోళన చేయాల్సిన మేము చేతులు ముడుచుకోవాల్సి వస్తోంది



- సభలో ప్రజల సమస్యలు పక్కదారి పట్టించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు వాడుతూ బీజేపీ సభ్యులు గందరగోళం చేస్తున్నారని సీపీఐ శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు పేర్కొన్నారు.
- అసెంబ్లీ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శలు చేస్తూ పలు శాఖల పనితీరుపై చురకలు వేశారు.
- ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని, ఆర్థికశాఖ వద్దకు రాగానే పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సభలో ప్రజల సమస్యలు పక్కదారి పట్టించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు పేరు వాడుతూ బీజేపీ సభ్యులు గందరగోళం చేస్తున్నారని సీపీఐ శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు పేర్కొన్నారు. మిగతా 2లో

## అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా

# విచారణకు సిద్ధమా

**సిట్టింగ్ జడ్జితో ఓకే: హరీశ్**

- సీబీసీఐడీ, హౌస్ కమిటీ వద్దు: హరీశ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులు, బావమరిదితోపాటు తన సోదరుడు, బావమరిది, కుటుంబ సభ్యులపై సీబీసీఐడీ, హౌస్ కమిటీతో కాకుండా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రకటించారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరులు, బావమరిదితోపాటు తన సోదరుడు, బావమరిది, కుటుంబ సభ్యులపై సీబీసీఐడీ, హౌస్ కమిటీతో కాకుండా మిగతా 2లో

## ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములపై మోదీ ధ్వజం



- అధికారం దక్కితే జేబులు నింపుకోవడమే
- ఈసారి కేరళలో ఎన్డీఏ విజయం తథ్యం
- యువత, మహిళలు, రైతులు ఆదరిస్తున్నారు
- పాలక్కాడ్ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగం


సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కేరళను విచ్చలవిడిగా లూటీ చేశాయని ప్రధాని నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. "రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే అసలైన ఎ-టీమ్. అంతే తప్ప మిగతా 2లో

## జీవో నం.317 ద్వారా వేలాది మంది

# ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు

**మీరు పదే పదే నొక్కి చెప్పారు.. గుర్తుందనే అనుకుంటున్నా**

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు.
- '2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ రాశారు. '2021 డిసెంబర్ 6న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మిగతా 2లో

## బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా?




- కేటీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు
- అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి పోవడం లేదన్నారు.
- కేవలం హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారన్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు అయ్యారని కేంద్ర హోంశాఖ మిగతా 2లో

## భూ కబ్జా.. పొంగులేటి శ్రీనివాస్, హర్షా రెడ్డిపై

# గవర్నర్‌కు ఫిర్యాదు

- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూ కబ్జాల పర్వం కొనసాగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు.
- రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఆయన పర్యటించారు.
- వట్టినాగులపల్లిలో సతీశ్ షా కుటుంబానికి చెందిన 27 ఎకరాల భూమిపై మంత్రి పొంగులేటి కన్ను పడిందని కేటీఆర్ ఆరోపించారు.
- సుమారు రూ. 1,400 కోట్ల విలువ చేసే ఈ భూమిని దక్కించుకోవడానికి జేసీబీలతో వచ్చి గోశాలను, కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారని మండిపడ్డారు.
- భూమి ఇవ్వకపోతే సజీవంగా పాతిపెడతామని బాధితులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- బాధితులకు రక్షణ కల్పించిన నిజాయతీ గల పోలీస్ అధికారి అజీబుల్లా ఖాన్‌ను మరుసటి రోజే బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని విమర్శించారు.

**కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారు: కేటీఆర్**

**గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ బృందం..**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూ కబ్జాల పర్వం కొనసాగిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో ఈరోజు ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మిగతా 2లో

## రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయి



- బీఆర్ఎస్ హయాంలోనే దోపిడీ
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని ప్రజల ముందు పెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు.
- గత పదేళ్లలో ధరణి, మైనింగ్ పేరుతో జరిగిన అక్రమాలు, వాటి వెనక ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. మిగతా 2లో

నిజం
దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/25/A3731
మంగళవారం 31 - 03 - 2026

## 400 కేజీల యురేనియం ఎత్తుకొచ్చేయండి?! : ట్రంప్

ఇరాన్ అణు కార్యక్రమాలు చేపట్టకూడదని ఆయన పలు మార్లు స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు ఆ దిశగా ఆయన ప్రయత్నాలు మరింత వేగవంతం చేస్తున్నారు.తాజా సమాచారం ప్రకారం, ఇరాన్‌లోని 450 కిలోలకుపైగా యురేనియం నిల్వలను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా సైనిక చర్యను పరిశీలిస్తున్నారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే, అమెరికా సైనికులు ఇరాన్ భూభాగంలోకి ప్రవేశించి అత్యంత ప్రమాదకరమైన ఆపరేషన్‌ను నిర్వహించాల్సి ఉంటుంది.ట్రంప్ ప్రభుత్వం ఉన్నత స్థాయి చర్చల్లో, ఇరాన్‌లో ఉన్న 453.5 కిలోల యురేనియంను స్వాధీనం చేసుకోవడానికి అమెరికా సైనిక దళాలను పంపే యోచనలో ఉందని తెలుస్తోంది. ఈ నిర్ణయం తీసుకుంటే, అమెరికా సైనికులు ఇరాన్‌లో కొన్ని రోజులు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉండాల్సి రావచ్చు.

## ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తాం

టెర్మినల్‌పై ఉక్రెయిన్ మరోసారి డ్రోన్లతో విరుచుకుపడింది. గత వారం రోజుల్లో ఈ కేంద్రంపై దాడి జరగడం ఇది మూడోసారి. అర్ధరాత్రి జరిగిన ఈ మెరుపు దాడిలో టెర్మినల్ వద్ద భారీగా మంటలు చెలరేగాయి. ఈ పరిణామం రష్యా చమురు ఎగుమతులకు కోలుకోలేని దెబ్బ తీసింది.ఈ దాడిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ స్పందిస్తూ.. ఉస్ట్-లుగా టెర్మినల్ ఎగుమతి సామర్థ్యంలో దాదాపు 60% ప్రస్తుతం దెబ్బతిన్నట్లు ప్రకటించారు. రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఉక్రెయిన్ రాత్రికి రాత్రే సుమారు 345 డ్రోన్లను రష్యాపైకి ప్రయోగించింది.అంతర్జాతీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా చమురు రంగానికి ఎదురైన అత్యంత తీవ్రమైన ముప్పు ఇదే. రష్యా ఎగుమతి సామర్థ్యంలో ప్రస్తుతం సుమారు '40%' నిలిచిపోవడంతో రష్యా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.కాగా, రష్యా తమ ఇంధన కేంద్రాలపై దాడులు ఆపితే, తాము కూడా రష్యా చమురు కేంద్రాలపై దాడులు ఆపేస్తామని జెలెన్ స్కీ చెప్పారు. ఈ దాడులకు ప్రతీకారంగా రష్యా కూడా ఉక్రెయిన్‌పై భీకర దాడులు ప్రారంభించింది. సుమారు 400 మిసైళ్లు, డ్రోన్లతో ఉక్రెయిన్‌లోని ఖార్కివ్, ఒడెస్సా ప్రాంతాల్లోని విద్యుత్ కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసింది.

## మొజ్తాబా ఖమేనీ లేఖ విడుదల

ఈ మేరకు ఆయన పేరుతో ఒక లేఖ విడుదల చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ బ్రతికి ఉన్నారో లేదో తెలియదు అని అన్నారు. అమెరికా జరిపిన దాడిలో ఆయన తీవ్రంగా గాయపడి ఉండవచ్చు అని తెలిపారు. ఈ నేపథ్యంలో మొజ్తాబా ఖమేనీ ఇరాక్‌కు ధన్యవాదాలు తెలుపుతూ లేఖ విడుదల చేశారు.ఆ లేఖలో " అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధంలో మా దేశానికి మద్దతుగా నిలిచిన ఇరాక్ మత గురువు గ్రాండ్ అయతుల్లా అలీ సిస్తానీకి, అలాగే ఇరాక్ ప్రజలకు ధన్యవాదాలు". అని లేఖలో పేర్కొన్నారు. ఇరాన్‌పై జరుగుతున్న దురాక్రమణను వ్యతిరేకిస్తూ ఇరాక్ స్పష్టమైన స్టాండ్ తీసుకోవడాన్ని అభినందించారు.కాగా ఆయతుల్లా ఖమేనీ మరణం తర్వాత ఆయన కుమారుడు మొజ్తబా ఖమేనీ ఇరాన్ మూడవ సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆనాటి నుంచి నేటి వరకూ మొజ్తబా ఖమేనీ ఇప్పటివరకు బహిరంగంగా కనిపించలేదు. ఆయన కేవలం కొన్ని రాతపూర్వక ప్రకటనలు మాత్రమే విడుదల చేశారు. గతంలో జరిగిన వైమానిక దాడిలో ఆయన గాయపడ్డారని, ప్రస్తుతం కోలుకుంటున్నారని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది.

## ఎస్సీ హోదాను కాదు.. కుల వ్యవస్థనే రద్దు చేయండి

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... న్యాయవ్యవస్థ, పార్లమెంట్, రాష్ట్రపతికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే మత మార్పిడి ఆధారంగా హోదాలు తొలగించడం కాకుండా, దేశంలో వేళ్లూనుకున్న కుల వ్యవస్థనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1950లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగానే సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చిందని, అయితే ఆ ఉత్తర్వులే రాజ్యాంగ విరుద్ధమని మంద కృష్ణ విమర్శించారు. అవి వివక్షతో కూడుకున్నవని, దళితుల హక్కులను కాలరాసేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కుల వ్యవస్థ వల్ల అత్యంత దారుణంగా నష్టపోయింది దళితులేనని, పశువుల కంటే హీనంగా చూడబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొనే సామాజిక వివక్ష పోదని, అందుకే ఎస్సీ హోదా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వ్యవస్థలో బ్రాహ్మణేతర వర్గాల్ని బాధితులేనని మంద కృష్ణ పేర్కొన్నారు. "ఈ వ్యవస్థలో ఏ రెండు కులాల మధ్య సామాజిక సామరస్యం లేదు. కానీ అన్ని కులాల మీద ఆధిపత్యం చెలాయిస్తూ, గౌరవం పొందుతున్నది మాత్రం బ్రాహ్మణ వ్యవస్థే" అని ఆయన ఆరోపించారు. అసమానతలను కొనసాగించే వారు కుల వ్యవస్థ ఉండాలని కోరుకుంటారని, సమానత్వాన్ని కాంక్షించే వారు కుల నిర్మూలన కోసం పోరాడతారని తెలిపారు.కుల వ్యవస్థ రద్దుపై ఏ రాజకీయ పార్టీకి ఏ విధమైన అభిప్రాయం ఉందో బహిరంగంగా వెల్లడించాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. అంటరానితనం ఏ వ్యవస్థ నుంచి పుట్టిందో దాన్ని స్పష్టం చేయాలన్నారు. కుల వ్యవస్థను రద్దు చేసేందుకు ఏ పార్టీ లేదా సంస్థ ముందుకు వచ్చినా, ఎమ్మార్పీఎస్ తరఫున వారికి అండగా నిలబడతామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయానికి విరుద్ధంగా ఉందని, దీనిపై పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.దళితులు (క్రిస్టియన్)?గా మారితే వారి ఎస్సీ హోదా రద్దు అవుతుందంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.

## ఆందోళన చేయాల్సిన మేము చేతులు ముడుచుకోవాల్సి వస్తోంది

అసెంబ్లీ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శలు చేస్తూ పలు శాఖల పనితీరుపై చురకలు వేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని, ఆర్థికశాఖ వద్దకు రాగానే పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో నిధులు ఎక్కువ వస్తున్నాయనే ప్రచారం సరికాదని, ముగ్గురు మంత్రులకే వస్తున్నట్టు ఉందని, తన నియోజకవర్గానికి ఏమాత్రం నిధులు రావడం లేదని, అభివృద్ధి జరగడం లేదని ప్రజలు ఎక్కడికక్కడే నిలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్?పార్టీతో పొత్తు ఉండటంతో గట్టిగా ప్రశ్నించలేకపోతున్నామని, ఆందోళన చేయాల్సిన తాము చేతులు ముడుచుకుని కూర్చోవాల్సి వస్తోందన్నారు. అసమర్థ నాయకులు అనే విమర్శలు వస్తున్నాయని, ప్రజలకు వద్దకు వెళ్లాలంటే వెనకడుగు వేయాల్సి వస్తోందన్నారు.మంత్రుల మధ్య సమన్వయం లేదని, ఒకరి ప్రతిపాదనలు పంపితే మరో మంత్రి పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తాను రెండున్నర ఏళ్లుగా మంత్రుల చుట్టూ తిరిగి అలసిపోతున్నామని, పనులు కావడం లేదన్నారు. రాష్ట్రంలో వైద్య రంగం నిర్లక్ష్యానికి గురైతుందని, ప్రాథమిక కేంద్రాల్లో వైద్యులు, నర్సులు, మందులు అందుబాటులో లేవని, పేదలు కార్పొరేట్?ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోంది. దీంతో లక్ష రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. అదే విధంగా విద్య రంగం పరిస్థితి ఏమాత్రం బాగా లేదని, సరిపడ పాఠశాలలు లేవని, విద్యార్థులు లేని చోట స్కూళ్లు ఉండటంతో ఉన్నచోట లేకపోవడం బాధకరమన్నారు. సింగరేణి ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని, పెండింగ్?పెట్టడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో మంది పదవి విరమణ చేస్తే ఇప్పటివరకు వారికి రావాల్సి బెనిఫిట్?చెల్లించకపోవడం ఆత్మహత్యకు పాల్పడుతున్నరని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా?

సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి పోవడం లేదన్నారు. కేవలం హరీశ్‌రావును టార్గెట్ చేస్తూ కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే మొత్తం బండారం బయటపడుతుందనే భయంతోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అవినీతిపైనే విచారణకు పరిమితమయ్యారని చెప్పారు. బీజేపీ కార్యాలయంలో మీడియాతో సంజయ్ ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ... 'కేటీఆర్ అతిపెద్ద అవినీతిపరుడు. బీఆర్ఎస్ పాలనలో జరగని అవినీతి ఏమైనా ఉందా? కేటీఆర్ సంగతి తెలిసినా రేవంత్ ఎందుకు కాపాడుతున్నారు? కేటీఆర్, రేవంత్ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటి'అని నిలదీశారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయి. హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా ఇస్తున్నారు. రేవంత్‌కు కాళేశ్వరం, హరీశ్‌పై ఉన్నంత పగ కేటీఆర్‌పై లేదు. ఎందుకంటే ఫార్ములా--ఈ కేసు, డ్రగ్స్, ఫాంహౌజ్ కేసులపై మాట్లాడటం లేదు. కేటీఆర్, కవిత మధ్య సంధి కుదుర్చేందుకు రేవంత్ యత్ని?నస్తున్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని రేవంత్ భావిస్తున్నారు'అని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రేవంత్ డబ్బులు సమకూరుస్తున్నారని, కర్ణాటక నుంచి డబ్బులు వెళ్లడం లేదని పేర్కొన్నారు.

## రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయి

బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడీని ప్రజల ముందు పెట్టేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సన్నద్ధమవుతున్నారు. గత పదేళ్లలో ధరణి, మైనింగ్ పేరుతో జరిగిన అక్రమాలు, వాటి వెనక ఉన్న వ్యక్తుల ప్రమేయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నట్లు మంత్రి సన్నిహితుల వద్ద ప్రస్తావించారు. మౌనం బలహీనత కాదని, పస లేని ఆరోపణలతో బీఆర్ఎస్ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పినట్లు తెలిసింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భూములను కొల్లగొట్టిన బీఆర్ఎస్ పెద్దల బండారం బయటపడుతుందనే కొత్వాల్‌గూడ రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అంశాన్ని తెరమీదకు తెచ్చిన తీరును కాంగ్రెస్ ఎమ్మెల్యేల వద్ద మంత్రి ప్రస్తావించినట్లు తెలిసింది. బీఆర్ఎస్ హయాంలోనే 2022-23లో బుద్వేల్‌లో 100 ఎకరాల భూమిని హెచ్ఎండీఏ వేలం వేసిందని, ఆ వంద ఎకరాలను లేఅవుట్ చేసేందుకు ఎన్‌సీసీ కంపెనీకి హెచ్ఎండీఏ పనులు అప్పగించిందని తెలిపారు. ఎన్‌సీసీ కంపెనీ లేఅవుట్ వేసే సమయంలో పెద్ద పెద్ద బండరాళ్లను తొలగించి కొత్వాల్‌గూడలో డంప్ చేసిందని, వృథాగా పడి ఉన్న వాటిని హెచ్ఎండీఏ ద్వారా క్రషింగ్ చేసేందుకు తిరుమల మెటల్ ఇండస్ట్రీ అనుమతి పొందినట్లు పొంగులేటి ప్రస్తావించారని తెలిసింది. ఆ సంస్థ క్రషింగ్ చేసిన మెటీరియల్‌ను రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థ రోడ్డు పనులకు వినియోగించేదని, ఇందుకోసం రాయల్టీ కింద ప్రభుత్వానికి రూ.2 కోట్లపైగా చెల్లింపులు కూడా జరిగాయని పేర్కొన్నట్లు తెలిసింది. రాయల్టీ కింద 2025 డిసెంబరు 18న రూ.1.52 కోట్లు, మరోసారి రూ.1.22 కోట్లు గనుల శాఖకు చెల్లించినట్లు రాఘవ సంస్థ ప్రతినిధులు ఇచ్చిన వివరాలను కూడా పొంగులేటి కాంగ్రెస్ సభ్యులకు వివరించారని, ఈ విషయంలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలాంటి సంబంధం లేదని, విద్యుత్తు బిల్లులు, ఇతర అనుమతులు తిరుమల క్రషర్స్ పేరుతో ఉన్నాయని చెప్పినట్లు సమాచారం.

# రైతులను ఆదుకునేందుకు కనీస మద్దతు ధర చట్టం..

వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని సీఎం తెలిపారు. అధ్యయనం అనంతరం, పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ మాఫియాకు గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈగల్, హైడ్రా తరహాలోనే ఈ కొత్త వ్యవస్థకు కూడా విస్తృత అధికారాలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని కల్పించనున్నట్లు సమాచారం.రైతుల సమస్యలపైనా సీఎం స్పందించారు. పంటలకు ధర నిర్ణయించే అవకాశం రైతులకు లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. రైతుల అవసరాలను ఆసరగా చేసుకుని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఈ దళారీ వ్యవస్థకు చరమగీతం పాడి, రైతులకు సరైన న్యాయం చేసేందుకే తాము కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకువచ్చామని గుర్తు చేశారు. ఈ చట్టం రైతు హక్కులను కాపాడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ ఉంచడంపై కూడా సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే పెద్ద నేరమని ఆయన వ్యాఖ్యానించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించే అక్రమ నిల్వదారులను వదిలిపెట్టబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.మనిషన్నాక ఎంతో కొంత కళాపోషణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. రెండు రోజులపాటు నిర్వహించిన శాసన సభ్యుల క్రీడా సాంస్కృతిక పోటీల ముగింపు సభ రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... చాలామంది ప్రజా ప్రతినిధులు తమలో ఉన్న ప్రతిభను మర్చిపోయారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో శాసనసభ్యులకు క్రీడా పోటీలు నిర్వహించే వారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ సంప్రదాయాన్ని కొనసాగించలేదన్నారు. శాసనసభ్యుల క్రీడా పోటీలను కొందరు రాజకీయం చేసి బహిష్కరించారని, కనీసం వచ్చే సంవత్సరమైనా పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాల వైపు వెళ్తూ.. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, పలువురు శాసన సభ్యులు, కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు. విజేతలు వీరే.. : క్రికెట్‌లో మంత్రి శ్రీహరి జట్టు విజయం సాధించగా.. బ్యాడ్మింటన్‌లో రాందాస్ నాయక్, ఆదినారాయణ జోడి విజయం సాధించింది. టేబుల్ టెన్నిస్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపొందారు. పవర్ లిఫ్టింగ్ 63 కేజీల విభాగంలో శంకర్ నాయక్, 93 కేజీల విభాగంలో మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, 105 కేజీల విభాగంలో అనిరుధ్ రెడ్డి విజయం సాధించారు. శాసనసభ్యుల కోసం రవీంద్ర భారతిలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అట్టహాసంగా జరిగాయి. దుర్యోధనుడి వేషధారణలో మంత్రి వాకిటి శ్రీహరి పలికిన డైలాగులు, గంభీరమైన నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కట్టప్ప పాత్రలో శంకర్ నాయక్ ఒదిగిపోగా, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు గిరిజన సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గిరిజన పాటలకు హుషారుగా డ్యాన్స్ చేయగా.. రామచంద్రనాయక్ తనదైన స్టెప్పులు వేశారు.'రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన మైనింగ్ లావాదేవీలపై సమగ్ర విచారణను సీబీసీఐడీకి అప్పగిస్తూ ఆదేశాలిచ్చాం. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీబీసీఐడీ విచారణ సక్రమంగా జరగదనే అనుమానం వారికి (ప్రతిపక్షం) ఉంటే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీబీఐ విచారణ కావాలా? సీబీఐ విచారణ కావాలని వారిని అడగమనండి. అడిగితే వేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మైనింగ్ అక్రమాలపై సభాసంఘం వేయాలని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలోని పోడియం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆదివారం సైతం ఆందోళనకు దిగిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ తీరును తూర్పారపట్టారు. సభలో బీఆర్ఎస్ పప్పులు ఉడకవని... వారి మంత్రాలకు చింతకాయలు రాలవని ధ్వజమెత్తారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన వారు గానీ, తన కుటుంబంగానీ ఏమైనా అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం ఉంటే సీబీసీఐడీకి ఆధారాలు సమర్పించాలని అన్ని పార్టీల సభ్యులకు సీఎం సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సంబంధించిన మైనింగ్ లావాదేవీల్లో అక్రమాలు చేసినట్లు ఆధారాలున్నా సీబీసీఐడీకి ఇవ్వాలని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన మైనింగ్ లావాదేవీలపైనా విచారణ జరుపుతామని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు సీబీసీఐడీకి సహకరించాలన్నారు. హరీశ్‌రావు కారణంగా ఇరుకునపడ్డానని కేటీఆర్ ఆగ్రహంగా ఉన్నారంటూ చురకలంటించారు. సీఎం ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే... 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్ విషయంలో 2025లో వాస్తవ పరిస్థితులు తెలుసుకొని మైనింగ్ శాఖ పన్నులు రాబట్టుకుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చర్యలు తీసుకున్నాం. ఇంత పారదర్శకంగా మేం తీసుకున్న చర్యలను అభినందిస్తే మా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేసేవారు. మా ప్రభుత్వం ఇచ్చిన నోటీసు తీసుకొచ్చి వాళ్లేదో కనిపెట్టినట్లు మాట్లాడుతున్నారు. దానిపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల ప్రభుత్వంలో మూడు సభాసంఘాలు వేసి బ్లాక్‌మెయిల్ చేసి ఆస్తులు గుంజుకున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి రాజకీయ లబ్ధి పొందారు. వారిలా హౌస్ కమిటీ వేసి రాజకీయ లబ్ధి పొందాలని మేం చూడలేదు. హౌస్ కమిటీ వేసినా నివేదికను మళ్లీ ఏదో ఒక ప్రభుత్వ విచారణ సంస్థకు ఇవ్వాల్సిందే. అందుకే మేం నేరుగా సీబీసీఐడీ విచారణకు ఆదేశించాం'అని సీఎం రేవంత్ చెప్పారు. 'తెలంగాణ సాధిస్తే దళితుడిని సీఎం చేస్తానని నాడు కేసీఆర్ చెబితే ప్రజలు నమ్మి ఓట్లేశారు. కానీ దళితులకు సీఎం పదవి చేతకాదు.. దొర మాత్రమే సీఎం కావాలని దళితులను నట్టేట ముంచాడు. 2018 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక కేవలం కొప్పుల ఈశ్వర్‌కు మంత్రి పదవి ఇచ్చాడు. విద్యావంతుడైన భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నేతను చేస్తే సంవత్సరం తిరగకముందే ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయినా సహనం కోల్పోకుండా ఆయన పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. అలాంటి ఆయన్ను డిప్యూటీ సీఎంగా, ఆర్థిక మంత్రిగా చేస్తే దాన్ని కూడా సహించట్లేదు. దొరలు మాత్రమే పాలించే తెలంగాణలో దళితుడు బడ్జెట్ ప్రవేశపెడతాడా అని ఉప ముఖ్యమంత్రిని అవమానించేలా వ్యవహరిస్తున్నారు. దళితులపై ప్రేమ కాదు.. కనీసం మానవత్వం కూడా చూపట్లేదు'అని సీఎం రేవంత్ మండిపడ్డారు.

# భూ కబ్జా.. పొంగులేటి శ్రీనివాస్, హర్షా రెడ్డిపై గవర్నర్‌కు ఫిర్యాదు

నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.వట్టినాగులపల్లిలో సతీశ్ షా కుటుంబానికి చెందిన 27 ఎకరాల భూమిపై మంత్రి పొంగులేటి కన్ను పడిందని కేటీఆర్ ఆరోపించారు. సుమారు రూ. 1,400 కోట్ల విలువ చేసే ఈ భూమిని దక్కించుకోవడానికి జేసీబీలతో వచ్చి గోశాలను, కాంపౌండ్ వాల్‌ను కూల్చివేశారని మండిపడ్డారు. భూమి ఇవ్వకపోతే సజీవంగా పాతిపెడతామని బాధితులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు రక్షణ కల్పించిన నిజాయతీ గల పోలీస్ అధికారి అజీబుల్లా ఖాన్‌ను మరుసటి రోజే బదిలీ చేయడం ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. నిజాం కాలం నాటి భూములను కూడా ఈ జాబితాలోకి చేర్చి, రైతులను భయాందోళనలకు గురిచేసి, భూములు గుంజుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు త్వరలోనే గవర్నర్‌ను కలుస్తామని, అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్, భూ కుంభకోణాలపై కేవలం సీబీసీఐడీ విచారణ సరిపోదని, వెంటనే సభా సంఘాన్ని (హౌస్ కమిటీ) వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని... పొంగులేటి తక్షణమే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీబీసీఐడీ విచారణ పేరుతో మంత్రిని కాపాడే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు.ఇదే సమయంలో పోలీసులకు కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారు. "పాలకుల ఒత్తిడికి లొంగి అక్రమాలకు సహకరిస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదు" అని హెచ్చరించారు. అక్రమాలకు అండగా నిలవవద్దని, ప్రజల పక్షాన ఉండాలని పోలీసులను కోరారు. బాధితుల పేర్లు బయటపెట్టకుండా బీఆర్ఎస్ లీగల్ సెల్ ద్వారా వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ పర్యటనలో కేటీఆర్ వెంట పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు.రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని ఆ భూ యజమానుల ఇంటికి వెళ్లి మంత్రి, మంత్రి కుమారుడు హర్ష బెదిరించారని ఆరోపించారు. వట్టినాగులపల్లిలో పొంగులేటి కుమారుడు కబ్జాకు యత్నించారని ఆరోపణలు ఉన్న భూమిని ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా భూ యజమానులతో కలిసి మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. ఈ భూమిని తన సొంతం చేసుకునేందుకు మంత్రి స్వయంగా బెదిరించడంతో పాటు అధికారుల ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. 60 ఏళ్ల నుంచి ఈ భూమి సతీశ్ షా పేరు మీద ఉందన్నారు.నేనే రాజు.. నేనే మంత్రి.. రాష్ట్రంలో పోలీస్ స్టేషన్లు లేవు అనేలా ప్రవర్తిస్తున్నారని, పొంగులేటి భూకబ్జాలపై వద్దకు గవర్నర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. త్వరలో మరిన్ని కుంభకోణాలను బయటపెడతామని తెలిపారు. మా రాజ్యం మా ఇష్టం వచ్చినట్లు చేస్తామని ఎవరి భూములైనా లాక్కుంటాం.. మాట వినకపోతే బెదిరిస్తామనే విధంగా గూండా రాజ్యం నడుస్తోందన్నారు. వట్టినాగుల పల్లి భూమి బాధితులు సతీశ్, పల్లవికి సంపూర్ణంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి వ్యవహారం ఈ ఒక్క భూమితో ఆగలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి మధ్య ఉన్న వ్యాపార అనుబంధాన్ని అడ్డుపెట్టుకుని ఈ దురాగతాలు జరుగుతున్నాయన్నారు. వట్టినాగులపల్లి ఘటనపై పోలీసులు వద్ద ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాష్ట్రపతి పతకం అందుకున్న నిజాయితీ గల పోలీస్ అధికారి హబీబుల్లాను బదిలీ చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో ఉన్న 20 లక్షల ఎకరాల భూమిని కోటి ఎకరాలకు పెంచి, నిషిద్ధ జాబితా పేరుతో ప్రజలను బెదిరిస్తూ 50 శాతం భూమి వాటా డిమాండ్ చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి అన్యాయాలకు గురైన బాధితులు ఎవరైనా ఉంటే తెలంగాణ భవన్‌కు వచ్చి వివరాలు ఇవ్వాలని, వారికి పార్టీ పరంగా, న్యాయపరంగా అండగా ఉంటామని తెలిపారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం వట్టివాగులపల్లిలో పర్యటిస్తోంది. భూ బాధితులతో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు సమావేశమయ్యారు. ఈ క్రమంలో బాధితులు.. మంత్రి పొంగులేటి కుమారుడిపై భూ కబ్జా ఆరోపణలు చేశారు. దీంతో, కబ్జాకు గురైన భూములను బీఆర్ఎస్ బృందం పరిశీలించింది. కాగా, రాఘవా కన్‌స్ట్రక్షన్స్ కబ్జాకు ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

# అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా విచారణకు సిద్ధమా

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రకటించారు. సీఎం సోదరుల టీడీఆర్ కుంభకోణం, బావమరిది అమృత్ కుంభకోణంతోపాటు ఇతర అక్రమాలపై రేవంత్‌రెడ్డి కూడా విచారణకు సిద్ధమా అని సవాల్ చేశారు. తాను చేసిన సవాల్‌పై తోక ముడిచి పారిపోకుండా, చెంచాలతో తిట్టించకుండా సీఎం రేవంత్‌రెడ్డి దమ్ముంటే స్పందించాలన్నారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి నడుమ రాష్ట్రంలో భూముల సెటిల్‌మెంట్‌తోపాటు అనేక కుంభకోణాల్లో వాటాలు ఉన్నాయని ఆరోపించారు. మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ వ్యవహారంపై అసెంబ్లీ సభా సంఘం ఏర్పాటు చేసే దమ్ము సీఎంకు లేదని విమర్శించారు. మంత్రి పొంగులేటి అక్రమాలు బయటపడటంతో అసెంబ్లీ వేదికగా తనపై బురదచల్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టి సెటిల్‌మెంట్‌కు వచ్చిన వారికి క్లియర్ చేస్తున్నారు. సెటిల్‌మెంట్లకు ముందుకు రాని వారిని బెదిరిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ కుంభకోణాలను త్వరలో ఆధారాలతో సహా బయట పెడతాం. సీఎం, మంత్రి కుంభకోణాలపై విచారణ చేసేంత వరకు బీఆర్ఎస్ వదిలిపెట్టదు'అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. సొంత ప్రయోజనాల కోసం మంత్రి పొంగులేటి తాను ఎన్నడూ ఫోన్ చేయలేదని.. గృహలక్ష్మి పథకం బిల్లుల విడుదల కోసం ఒకట్రెండు సార్లు మంత్రితో ఫోన్లో మాట్లాడినట్లు హరీశ్‌రావు వెల్లడించారు. 'సీబీసీఐడీ సీఎం రేవంత్‌రెడ్డి జేబు సంస్థ. మైనింగ్ అక్రమాలపై నిష్పాక్షిక విచారణ కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి లేదా మంత్రివర్గం నుంచి ఆయన్ను బర్తరఫ్ చేయాలి. సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి నడుమ ఫెవికాల్ బంధం ఉండటం వల్లే కొడంగల్, నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ టెండర్ అప్పగించడంతోపాటు మూసీ సుందరీకరణ ప్రాజెక్టు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి ఇస్తున్నారు. మంత్రి పొంగులేటి అక్రమ మైనింగ్ వ్యవహారం బయటపడటంతో ఆత్మరక్షణలో పడిపోయిన రేవంత్‌రెడ్డి.. దృష్టి మళ్లింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. అసెంబ్లీలో మాకు మైకు ఇవ్వకుండా హౌస్ కమిటీ వేయాలనే మా డిమాండ్‌పై దళితులంటూ రాజకీయం చేస్తున్నాడు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపైనా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్న దాడిని ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా భావిస్తున్నాం.

# జీవో నం.317 ద్వారా వేలాది మంది ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు

ఆ జీవోను రద్దు చేసి ఉద్యోగులకు వారి సొంత జిల్లాల్లో పోస్టింగ్స్ ఇవ్వాలని కోరుతూ పీసీసీ అధ్యక్షుడి హోదాలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మీరు లేఖ రాసిన విషయం గుర్తు ఉండి ఉంటుందని భావిస్తున్నాం.2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే జీవో నం.317ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని మీరు హామీ ఇచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఈ హామీని నొక్కి చెప్పారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో మీరు, ప్రస్తుత మీ మంత్రివర్గంలో ఉన్న పలువురు నాయకులు ప్రభుత్వ ఉద్యోగులను మానసిక క్షోభకు గురి చేస్తున్న జీవో నం.317 బాధితులకు న్యాయం చేస్తామని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారు.వెంటనే జీవో నం.317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు వన్ టైం రిలీఫ్ కింద వారి స్థానికత ఆధారంగా వారి స్వస్థలాలకు బదిలీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాం. అలాగే స్థానికతను గుర్తించే నిబంధనల్లోనూ సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని లేఖలో కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థ ఉండదని కలలుగంటే రాష్ట్రం వచ్చాక అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపించాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.రాష్ట్రం ఏర్పడ్డాక కొన్ని శాఖల్లో పర్మినెంట్ ఉద్యోగులు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా మారారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీవితాల్లో మార్పు తేలేకపోయినందుకు మీ సోదరిగా శిరస్సు వంచి క్షమాపణ కోరుతున్నానన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేను కూడా ఉన్నానని ఆ పాపంలో తనకు కూడా భాగస్వామ్యం ఉంటుందని అందువల్ల క్షమాపణలు కోరుతున్నానని చెప్పారు. ఇవాళ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాలో పాల్గొని మాట్లాడిన కవిత.. తమ సమస్యలను బీఆర్ఎస్ పట్టించుకోకపోవడం వల్లే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు డిక్లేర్ చేసి మరీ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు.కేసీఆర్ పాలనలో ధర్నాచౌక్ ఎత్తివేస్తే మేము వచ్చాక ధర్నా చౌక్ వద్ద అనుమతి ఇస్తామని కాంగ్రెస్ చెబితే ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచిస్తున్నారని అనుకున్నాం. కానీ ధర్నాచౌక్ ఇస్తాం మీ ఇష్టం ఉన్నన్నాళ్లు ధర్నాలు చేసి చావండి మేము మాత్రం స్పందించం అన్నట్లు కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. నాడు ధర్నా చౌక్ లేకపోతే ఇప్పుడు ధర్నా చౌక్ ఉండి ఏం లాభం అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పోరాటం చేస్తుంటే ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మిలియన్ మార్చ్ తరహాలో హైదరాబాద్ వీధుల్లో మార్చ్ చేసేందుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రణాళిక చేయాలన్నారు. అలా చేస్తే ప్రభుత్వం దిగి వచ్చి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఇవ్వక తప్పదన్నారు. 9 ఏజెన్సీలకు ఔట్ సోర్సింగ్ లాభాలు వెళ్తోందని ఆరోపించారు.

# ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములపై మోదీ ధ్వజం

ఎవరికీ బి-టీమ్ కాదు" అని తేల్చిచెప్పారు. ఆదివారం కేరళలోని పాలక్కాడ్‌లో ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమని తేల్చిచెప్పారు. కేరళ ప్రజల మద్దతు, ఆశీస్సులతో ఎన్డీయే ప్రభుత్వం రాబోతోందని అన్నారు.కేరళకు సేవ చేసే అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని వ్యాఖ్యానించారు. అధికారంలోకి రాగానే 'మోదీ గ్యారంటీ'ని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఈసారి భిన్నమైన వాతావరణం కనిపిస్తోందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. సమాజంలో వేర్వేరు వర్గాల నుంచి ఎన్డీయేకు ఆదరణ పెరుగుతోందన్నారు. కేరళ యువత, మహిళలు, రైతన్నలు బీజేపీ కూటమిని ఎంతగానో అభిమానిస్తున్నారని వెల్లడించారు.కేరళను ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ విపరీతంగా లూటీ చేశాయని మోదీ మండిపడ్డారు. "రాష్ట్రంలో ఆ రెండు కూటముల మధ్య అవగాహన ఉంది. ఒకరి తర్వాత ఒకరు అధికారంలోకి వచ్చి, జేబులు నింపుకొనేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనివల్ల కేరళ ఆర్థికంగా నష్టపోయింది. బీజేపీ అధికారంలోకి వస్తే ఆ అక్రమాలు బయటకు వస్తాయని బెదిరిపోతున్నాయి. మేం గెలిచాక ఆ కుంభకోణాలపై దర్యాప్తు జరిపిస్తాం" అని ప్రకటించారు.పదేళ్ల ఎల్‌డీఎఫ్ పాలనలో కేరళ రుణ భారం మూడు రెట్లు పెరిగి రూ.5 లక్షల కోట్లు దాటేసిందని మోదీ చెప్పారు. "ఈ సొమ్మంతా ఎక్కడికి వెళ్లిందో చెప్పాలంటూ ప్రజలు నిలదీస్తున్నారు. అది ఎల్‌డీఎఫ్ నేతల జేబుల్లోకే వెళ్లింది. మేం రాగానే ఆ సొమ్మంతా కక్కించి రాష్ట్ర అభివృద్ధికి వెచ్చిస్తాం. కేరళ ప్రగతి కోసం కేంద్రం భారీగా నిధులిచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాల కంటే రాష్ట్రానికి మేమే ఎక్కు నిధులు విడుదల చేశాం" అని చెప్పారు. "మహిళల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఆర్థిక సమగ్రత, ఆరోగ్య సంరక్షణ, గృహనిర్మాణంపై దృష్టి పెట్టాం.చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి పార్లమెంట్‌లో 'నారీశక్తి వందన్ అధినియమ్ చట్టం' తెచ్చాం. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలేమో అత్యాచారం కేసుల్లో దోషులుగా తేలుతున్నారు" అని మండిపడ్డారు. పశ్చిమాసియా పరిణామాలపై కాంగ్రెస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మోదీ దుయ్యబట్టారు. దానివల్ల గల్ఫ్ దేశాల్లోని భారతీయుల ప్రాణాలకు ముప్పుందన్నారు. కేరళలోని త్రిసూర్‌లో మోదీ ఆదివారం భారీ రోడ్ షో నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు, కాషాయం రంగు తలపాగా ధరించి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. పాలక్కాడ్ సభలో మోదీ కేరళ సంప్రదాయ డోలు వాద్యం 'చెండా'పై దరువేశారు. దాంతో సభికులు హర్షధ్వానాలు వెలిబుచ్చారు. హెలిప్యాడ్ నుంచి సభావేదిక దాకా జనం రోడ్డుకు ఇరువైపులా నిల్చొని మోదీకి స్వాగతం పలికారు. వేదికపై చెండాను వాయించడానికి ఆయన కర్రలు చేతుల్లోకి తీసుకోగానే ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఆయన అర నిమిషం పాటు కొన్ని బీట్లు వాయించి అలరించారు. సభలో ఇద్దరు చిన్నారులు పెయింటింగ్‌లను పట్టు కొని ఉండటం గమనించిన మోదీ, వా టిపై వాళ్ల పేర్లు, చిరునామా రాయాలని వారికి సూచించారు. వారికి తాను ప్రత్యు త్తరం పంపుతానన్నారు. ఆ పెయింటింగులను తీసుకో వాలని తన భద్రతా సిబ్బందికి సూచించారు. సభలో మైక్‌కు సంబంధించిన పరికరం నుంచి పొగలు రావడం కాసేపు కలకలం సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, ఇంధన సంక్షోభాల వంటి క్లిష్ట పరిస్థితులను 140 కోట్ల మంది భారతీయుల సమష్టి సహకారంతో దేశం దీటుగా ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## సామాన్య ప్రజల ప్రతి సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్: బండి రమేష్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 30:** ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నిన్న బోరబండ శివయ్య బస్తీలో పర్యటించిన ఆయనకు స్థానికులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు, అక్కడ చెత్త వేయడం పైన ప్రజలు రమేష్ కి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఆయన అప్పుడే రైల్వే ఉన్నతాధికారులకు, మున్సిపల్ అధికారులకు ఆయా సమస్యలను పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడారు. ఈ విషయమై ఈరోజు సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ ని వ్యక్తిగతంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. బోరబండ రైల్వే స్టేషన్ పరిధిలోని ఖాళీగా ఉన్న స్థలానికి ప్రహరీ గోడ నిర్మించి రక్షణ కోసం సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని దీంతోపాటు వీధిదీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడినుండి చెత్త డంపింగ్ ను తరలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రైల్వే జిఎం వాస్తవ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి తగిన ఏర్పాట్లను చేయాలని అధికారులని ఆదేశించారని బండి రమేష్ పేర్కొన్నారు. అలాగే ఆర్జ అధికారులతో మాట్లాడి. గతంలో బోరబండ రైల్వే స్టేషన్ కు ఆర్టిసి బస్సులు నడిచేవని వీటిని నిలిపియడంతో ప్రస్తుతం ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మళ్ళీ బస్సులను స్టేషన్ వరకు నడపాలని ఆర్జ వారిని విజ్ఞప్తి చేశారు...

## సన్న బియ్యం పంపిణితో ప్రతీ పేదవాడి ఆకలి తీరింది - మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 30:** గత ఏడాది ఉగాది కానుకగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్.టి.ఆర్ నగర్ కాలనీలోని వి.శ్రీనివాస్ అనే వికలాంగుని కుటుంబం వారి ఇంటికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, సన్న బియ్యంతో భోజనం వండి వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సన్న బియ్యం బువ్వతో సి.ఎం రేవంత్ రెడ్డి తెలంగాణ పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. గత ఏడాది నుండి రేషన్ దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం పంపిణి రేషన్ దుకాణాల ద్వారా నిరంతరాయంగా జరుగుతోందని అన్నారు. రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని అన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ పేదలకు నాణ్యమైన బియ్యం అందించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఇంటికి పిలిచి సన్నబియ్యంతో అన్నం వండి అందించిన శ్రీనివాస్ మాధవి దంపతులను వెంకటేష్ గౌడ్ శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, జ.ఎ.భాస్కర్, పోశెట్టిగౌడ్, ఖాజా, రవీందర్, వివేక్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక గొంతుకలపై ఉక్కుపాదం దారుణం!




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 30:** ఖైదీల కంటే హీనమా? అర్ధరాత్రి వేళల్లో ఆశా వర్కర్ల ఇళ్లపై పోలీసుల 'దాడులు'! సిఐటియు ఆధ్వర్యంలో బాలానగర్ లో నిరసనలు తమ న్యాయమైన హక్కుల కోసం, కడుపు ఆకలి తీర్చుకోవడం కోసం ప్రశ్నిస్తున్న ఆశా వర్కర్లను, కార్మిక నాయకులను అక్రమంగా నిర్బంధించడం ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్టయని సిఐటియు బాలానగర్ మండల కమిటీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కార్మికులు ప్రభుత్వ మొండి వైఖరిని, పోలీసుల అత్యుత్సాహాన్ని ఖండించారు. ఖైదీల కంటే హీనంగా పోలీసులు కార్మికుల పట్ల ప్రవర్తనే ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అనిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఖాకీలను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తోందని మండిపడ్డారు. పోలీసులు దొంగలను పట్టుకున్నట్లుగా, అర్ధరాత్రి వేళల్లో కార్మిక నాయకుల ఇళ్లపైకి వెళ్లడం ఏ రకమైన ప్రజాస్వామ్యమని వారు ప్రశ్నించారు. నిద్రపోతున్న మహిళా వర్కర్ల ఇళ్లకు వెళ్లి చుట్టుపక్కల వారిని విచారిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత హేయమైన చర్యయని విమర్శించారు. కార్మికులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారనే కనికరం కూడా లేకుండా పోలీసులు పదేపదే రావడం వల్ల, యజమానులు ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారని, దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని నిలదీశారు. ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?: హక్కుల కోసం గళమెత్తడం నేరమా? అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులు, పోలీసు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, ఇది కేవలం ప్రభుత్వ పతనానికి దారితీస్తుందని వారు హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మలా మారి సామాన్య కార్మికులను వేధించడం ఆపకపోతే, రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. నిర్బంధాలతో భయపెట్టాలని చూస్తే తిరుగుబాటు తప్పదని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిత, సబియా, భాగ్యలక్ష్మి, రేవతి, సోమలత, విజయలక్ష్మి, పుష్ప,తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిని కాపాడాలి.

-సిపిఐ రాష్ట్ర నాయకులు కె యేసు రత్నం.





**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మార్చి 30:** బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ -103, 109 ప్రభుత్వ స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా ప్రజావానిలో పాల్గొని అడిషనల్ కలెక్టర్ విజేయంద్ర రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం, సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ -103 ప్రభుత్వ స్థలంలో తప్పు పత్రాలతో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అనిఅన్నారు. అలాగే నిజాంపేట్ సర్వే నెంబర్ - 109 ప్రభుత్వ స్థలంలో కొంత స్థలం కబ్జా చేసి తప్పుడు పత్రాలతో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు అని అన్నారు . పై వాటి మున్సిపల్ పర్మిషన్ లేకుండా అదునపు అంతస్థులు ఎలాంటి పర్మిషన్ లేకుండా కడుతున్నారు అని వారు గుర్తు చేశారు .కనుక పై అక్రమ నిర్మాణాలను పరిశీలించి ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్రర్ ప్రసాద్, సుజాత, రమ దేవి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సాధికారతకు జిఎల్ఆర్ఏ ఇండియా నూతన ప్రాజెక్టు ప్రారంభం




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 30:** GLRA గ్లోబల్కు అనుబంధంగా 1966లో స్థాపించబడిన +ూ=ూ ఇండియా, భారతదేశవ్యాప్తంగా అణగారిన వర్గాల జీవితాలను మెరుగుపరచడానికి కృషి చేస్తున్న ఒక లౌకిక, లాభాపేక్షలేని సంస్థ. దక్షిణ భారతదేశంలో దివ్యాంగుల సామాజిక సమ్మిళితం, సాధికారతను బలోపేతం చేసే లక్ష్యంతో జి.ఎల్.ఆర్.ఏ ఇండియా ఒక ప్రాజెక్టును ప్రారంభించింది . ఈ కార్యక్రమాన్ని జర్మనీ ఫెడరల్ మంత్రిత్వ శాఖ, డి.ఎ.హెచ్.డబ్ల్యూ సహకారంతో అమలు చేస్తున్నారు ముఖ్యంగా వైకల్యాలున్న మహిళలకు ఆరోగ్య సంరక్షణ, విద్య, సామాజిక భద్రత జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుంది . కార్యక్రమం వికలాంగుల కోసం మరింత సమ్మిళితమైన, సహాయక వాతావరణాన్ని నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకుంది . ఫారం దిగువన డాక్టర్ దినేష్, జీఎల్ ఆర్ ఏ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ విక్రమ్ దేవ్ రావు శివానంద ప్రెసిడెంటు , మీరా రావు శివానంద సెకరెటరీ , డా అనంత రెడ్డి శివానంద సిఈఓ . యన్ పి ఆర్ డి కేంద్ర అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ జ్యోతి వెలిగించి ప్రాజెక్టును ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు సిడిపిఓ రేణుకా , జ్యోతి సూపర్ వైజర్ స్త్రీశిశు సంక్షేమము శాఖ నుండి ఈ కార్యక్రమమునకు హాజరైనారు

## ఆత్మీయుల సమక్షంలో అంజిబాబు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు.

### ఆచార్యులు, అధ్యాపకుల ఆశీస్సులు.



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి,మార్చి 30:** సీనియర్ జర్నలిస్టు అంజిబాబు నాగుల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు వర్సిటీలో జర్నలిజంలో ఉన్నత విద్య అభ్యసిస్తున్న ఆయనకు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులు,ఆత్మీయులు అంజిబాబుతో కేకు కట్ చేయించి వేడుక జరిపారు. నిండునూరేళ్లు ఆరోగ్యంగా,ఆనందంగా జీవించాలని కోరుకుంటూ అభినందించారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, జానపద విభాగం డీన్ విజయ్ పాల్, జర్నలిజం అధ్యాపకులు డా.షేక్ హసీనా, షేక్ షమీర్, గోపాల్ ఇతర పెద్దలను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు అందుకున్నారు.

**శుభాకాంక్షల వెల్లువ:** అందరితోనూ ఆత్మీయంగా, కలివిడిగా ఉండే అంజిబాబుకు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువలా వచ్చాయి. "స్నేహశీలి, అనుబంధం ఆత్మీయతలు కలగలసిన స్వచ్ఛమైన ప్రేమ ఆప్యాయతలు పంచే నిత్యసంతోషి సోదరుడు అంజిబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ దేవుని ఆశీస్సులు నిత్యం నీపై ఉండాలని,నీ చదువులో, వృత్తిలో, పని పాటల్లో విజయాలను ఆస్వాదిస్తూ అనేక పుట్టినరోజులు సుఖసంతోషాలతో జరుపుకోవాలని,మీ కుటుంబం ఫలించి విస్తరించాలని, దేవుని కృప నిండుగా మీకు ఉండాలని ఆశిస్తున్నా.." అంటూ న్యాయవాది, జర్నలిస్టు మిత్రుడు కొండూరి కోటిబాబు, "హ్యాపీ బర్త్డే ఏఅంజిబాబు ఎంసిజె అన్నయ్య" అంటూ లవన్కుమార్, "మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే అంజిబాబు సార్ .." అంటూ జర్నలిజం మిత్రురాలు వై.నదియా,"మంచోడు, మృధు స్వభావి, సెల్ఫీ స్టార్ అంజిబాబు బ్రదర్ కు హ్యాపీ పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ తెలుగుప్రభ డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ ప్రశాంత్, అలాగే.. స్నేహశీలి.. స్వచ్ఛమైన మనసు.. మనిషి అయిన అంజిబాబుకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు అంటూ ఇతర మిత్రులు,ఈనాడు,ఆంధ్రజ్యోతి, నమస్తే తెలంగాణకు చెందిన కొందరు జర్నలిస్టు మిత్రులు అంజిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మిత్రుడు, వివేకానంద్ నగర్లోని ఏరువాక టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు అనిల్ అంజిబాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**మీ ప్రేమాభిమానాలకు హృదయపూర్వక ధన్యవాదాలు:** నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. నాపై మీరు చూపే ప్రేమాభిమానాలకు సదా కృతజ్ఞుడిని, మీ ఆశీస్సులు, దీవెనలు, నాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను.. అంటూ జర్నలిస్టు అంజిబాబు నాగుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## పేదరికం లేని రాష్ట్రాన్ని నిర్మించాలన్న చంద్రబాబు ఆలోచనలో పీ-4 తొలి అడుగు : ప్రత్తిపాటి

### వెనుకబడిన వర్గాలకు ఆర్థిక, సామాజిక చేయూత అందించాలన్నదే పీ-4 పథకం ప్రధానోద్దేశం.

### బంగారు కుటుంబాలకు అండగా నిలిచిన మార్గదర్శుల్ని సన్మానించిన ప్రత్తిపాటి.

### పీ-4 పథకం తొలి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.








**చిలకలూరిపేట మార్చి 30 నిజం న్యూస్:** ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పేద, మధ్య తరగతి వర్గాలను గుర్తించి, వారికి చేయూత నివ్వాలన్నదే పీ-4 లక్ష్యమని, పేదరికం లేని రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నదే చంద్రబాబు ప్రధాన ఆలోచన అని, దానిలో పీ-4 తొలి అడుగని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాట పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఆలోచన అయిన పీ-4 పథకం ప్రారంభించి ఏడాది పూర్తి అయిన సందర్భాన్ని (తొలి వార్షికోత్సవం) పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ టౌన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడారు. పీ4 పథకం కింద ఎంపికైన బంగారు కుటుంబ లబ్ధిదారులు, మార్గదర్శులతో ప్రత్యేకంగా ప్రత్తిపాటి మాట్లాడారు. అనంతరం మార్గదర్శులకు ప్రభుత్వ ప్రశంసా పత్రాలు అందించి, వారిని సన్మానించారు.

**చంద్రబాబు లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలి...**

పేదల జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నింపాలనే ఆలోచనపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, ముఖ్యంగా పారిశ్రామికవేత్తలు, ధనవంతులు ప్రధాని మోదీ లక్ష్యమైన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047లో భాగస్వాములు కావాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ప్రకృతి విపత్తులు, అనుకోని విపత్కర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలిచే పలు సంస్థలు, వ్యక్తులు చిలకలూరిపేటలో ఉండటం నిజంగా నియోజకవర్గానికే గర్వకారణమని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, సన్మాన గ్రహీతలు నియోజకవర్గ ప్రత్యేక అధికారి కే.మాధవి, సిబిఐపీయు మహమ్మద్ అలీ, నాగండ్ల రాంబాబు, జాష్టి కృష్ణమోహన్, దుమాల జ్యోతి, తోట శ్రీరాములు, మల్లవరపు బాలకిషోర్ రాజు, వజ్జ సింగయ్య, షేక్ ఖాజా హుస్సేన్, షేక్ సుభాని, జానీ భాష, ఎంపీడీవోలు, టీడీపీ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల ర్యాంప్ (RAMP) ఈఎస్డిపి ముగింపు కార్యక్రమం




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 30:** 15 రోజుల పాటు జరిగిన 'రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్) ఎంటర్ప్రెన్యూర్షిప్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఈఎస్డిపి)' ముగింపు కార్యక్రమం ఈరోజు గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్లో జరిగింది. ఈ ర్యాంప్-ఈఎస్డిపి కార్యక్రమాన్ని మార్చి 15 నుండి 30 వరకు జేఎన్టీయూహెచ్ (జీచీఖ౦) లోని డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్షిప్, ఇన్నోవేషన్ అండ్ స్టార్టప్స్ **(DEIS)** మరియు అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఏలీప్ వీహబ్ (ూూజూూ ఔజుఎఖదీ) సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ అనుబంధ కళాశాలల నుండి 30 మంది విద్యార్థి ఆవిష్కర్తలు పాల్గొన్నారు. ర్యాంప్ స్టార్టప్ ప్రోగ్రామ్కు తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ మద్దతు ఇస్తుండగా, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ూూజూూ) దీనిని తెలంగాణలోని 33 జిల్లాల్లో అమలు చేస్తోంది. **ALEAP** ఔజుఎఖదీ, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ముఖ్య ఆవిష్కరణల అధికారి డాక్టర్ జహూరుల్లా షేక్ మహమ్మద్, నిపుణుల ప్రసంగాలు, పరిశ్రమల సందర్శనలు మరియు ఆలోచనల ప్రదర్శన కార్యక్రమంతో కూడిన 15 రోజుల కార్యకలాపాల వివరాలను సమర్పించారు.విద్యా ప్రణాళికల డైరెక్టర్ డాక్టర్ వి. కామాక్షి ప్రసాద్, పాల్గొన్నవారి శక్తిని, ఉత్సాహాన్ని ప్రశంసించారు. నిపుణులు , పారిశ్రామికవేత్తలు పంచుకున్న జ్ఞానాన్ని, సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. **ALEAP** ఉపాధ్యక్షురాలు ఎన్. స్వరూప రాణి, 15 రోజుల కార్యక్రమ నిర్వహణ పట్ల తన సంతృప్తిని వ్యక్తం చేశారు. వేగంగా మారుతున్న సాంకేతికతల గురించి, ఈ మార్పులకు అనుగుణంగా మారడంలో ఆవిష్కర్తల ప్రాముఖ్యత గురించి ఆమె పేర్కొన్నారు. టెక్స్టైల్ ఇంజనీరింగ్, ఖీవీజ+ రంగాలలో ఆవిష్కరణల గురించి ఆమె తన అనుభవాలను పంచుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ సంయుక్త సంచాలకులు కె. మధుకర్ బాబు, కోర్సు అంతటా విద్యార్థులు చూపిన పట్టుదల సహనానికి అభినందనలు తెలిపారు. వ్యవస్థాపకతతో ముడిపడి ఉన్న ప్రమాదం ఉన్నప్పటికీ, దానితో ముడిపడి ఉన్న ప్రోత్సాహం, ప్రయోజనాలు మరియు విజయం చాలా ఎక్కువగా, సంతృప్తికరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి ఆవిష్కర్తలు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. 15 రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో 23 మంది ప్రముఖ వక్తలు, ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్ ఎకోసిస్టమ్ నిధుల సమీకరణ విధానాలకు సంబంధించి పాల్గొన్నవారిని ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, విద్యార్థి ఆవిష్కర్తలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వారికి తెలియజేశారు. పాల్గొన్నవారు వినూత్న ఆలోచనలు, వాటి విస్తరణ సామర్థ్యం (స్కేలబిలిటీ), ఆచరణీయతను అంచనా వేసే పద్ధతుల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమం ముగింపులో, 26 ఆలోచనలను వాటి సాంకేతిక సంసిద్ధత వాణిజ్య ఆచరణీయత కోసం సమర్పించి, పరిశీలించడం జరిగింది. ఈ ఆలోచనలు ఐటీ, బయో-టెక్నాలజీ, ఎఫ్ఎంసీజీ, టెక్స్టైల్ ఇంజనీరింగ్ అగ్రిటెక్ అనే 10 మార్కెట్ విభాగాలకు చెందినవి. డీఈఐఎస్, ఏఐసీ ఏలీప్ ద్వారా తదుపరి మద్దతు , చేయూత కోసం 12 ఉత్తమ ఆలోచనలను గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా 15 రోజుల కార్యక్రమం పూర్తి చేసినందుకు ధృవపత్రాలను పంపిణీ చేశారు. డాక్టర్ జహూరుల్లా షేక్ మహమ్మద్ వందన సమర్పణ చేశారు. విద్యార్థి ఆవిష్కర్తలను ప్రోత్సహించే లక్ష్యంతో డీఈఐఎస్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. శ్రీదేవి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## కే పి హెచ్ బి లో డ్రగ్స్ పట్టివేత, నలుగురు డ్రగ్ పెడ్లర్ల అరెస్ట్.. ఎల్ ఎస్టి, ఎండిఎంఏ, గంజాయి సీజ్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 30:** కెపిహెచ్బి జెఎన్టియు మెట్రో స్టేషన్ సమీపంలో మత్తుపదార్థాలు విక్రయిస్తున్న నలుగురిని శేర్లింగంపల్లి ఎస్ఓటి పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. రత్నదీప్ సూపర్ మార్కెట్ వద్ద డ్రగ్స్ అమ్ముతున్నారన్న పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. నిందితుల వద్ద నుండి తొమ్మిది ఎల్ఎస్టి స్టాంపులు, నాలుగు గ్రాముల ఎండిఎంఏ, 150 గ్రాముల ఎండు గంజాయి తో పాటు మూడు మొబైల్స్, మూడు టెస్ట్ కిట్లు యాక్టివా స్వాధీనం చేసుకున్నారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం నిందితులను లో కెపిహెచ్బి పోలీసులకు అప్పగించారు.

## వనస్థలిపురంలో ఇమ్మిట్రిక్స్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ ప్రారంభోత్సవం



**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 30:** విదేశీ విద్య, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారికి, వ్యాపారాలు చేసుకొనేవారికి ఇమ్మిట్రిక్స్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ అద్భుత సేవలందిస్తున్నదని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జయేందర్ రెడ్డి అన్నారు. విద్యార్థులు గుర్తింపు ఉన్న కన్సల్టెన్సీలనే సంప్రదించాలి ప్రారంభోత్సవం సందర్భంగా ప్రెస్ మీట్ లో జయేందర్ రెడ్డి పలు సూచనలు విదేశీ విద్య, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారికి, వ్యాపారాలు చేసుకొనేవారికి ఇమ్మిట్రిక్స్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ అద్భుత సేవలందిస్తున్నదని ఆ సంస్థ నిర్వాహకులు జయేందర్ రెడ్డి ,నవీన్ అన్నారు. సోమవారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జీవన్ సాయి హాస్పిటల్ ఎదురుగా ఆరోవ బ్రాంచ్ ని స్థాపించిన సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కేవలం 10 లక్షలు లోనే విదేశీ విద్యని అభ్యసించవచ్చని అంతేకాకుండా విదేశాల్లో చదువుకునేటప్పుడు పార్ట్ టైం జాబ్ అకామిడేషన్ ని కూడా మేమే ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలి విదేశాల్లో చదువు, ఉద్యోగాల కోసం ప్రయత్నించేవారు చాలా జాగ్రత్తగా ప్రణాళిక వేసుకోవాలని జయేందర్ రెడ్డి సూచించారు. ఎవరెవరినో నమ్మి వీసాల కోసం డబ్బులు ఖర్చు చేసి మోసపోవద్దని, గుర్తింపు ఉన్న కన్సల్టెన్సీలను మాత్రమే సంప్రదించాలన్నారు. బీటెక్ విద్యార్థులు వైయాక్సిస్ కన్సల్టెంట్ ద్వారా శిక్షణ పొందితే భవిష్యత్తులో ఎక్కడకు వెళ్లాలన్నా దగ్గరుండి సహకరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దేంది శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 31 - 03 - 2026

# పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీ



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ శైలి ఎప్పుడూ భిన్నంగానే ఉంటుంది. అయితే తాజాగా -దురంధర్ 2- చిత్రం చూసిన తర్వాత ఆయనలో కనిపిస్తున్న మార్పు టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా సంచలనం సృష్టిస్తోంది. ఈ సినిమా చూసిన తర్వాత ఒక దర్శకుడిగా తాను మళ్ళీ పుట్టాలని కోరుకుంటున్నట్లు వర్మ ప్రకటించడం ఆయనలోని పరివర్తనకు అద్దం పడుతోంది. పాత సినిమా సిద్ధాంతాలన్నీ 19 మార్చి 2026తో అంతమయ్యాయని.. వాటినే ఇంకా పట్టుకుంటే ఎవరైనా నాశనం అవ్వక తప్పదని ఆయన కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? దురంధర్- ఫ్రాంచైజీ ఇచ్చిన స్ఫూర్తితో వర్మ తన తదుపరి చిత్రం -సిండికేట్-ను ప్రకటించారు. ఈ సినిమాను తన -గురువు-గా భావిస్తున్న ఆదిత్య ధర్‌కు అంకితం ఇచ్చారు. చనిపోయిన తనలోని దర్శకుడిని ఆదిత్య ధర్ మళ్ళీ బతికించాడని వర్మ భావిస్తున్నారు. అందుకే ఆదిత్య ధర్ స్కూల్ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్‌ను ఫాలో అవ్వడం ద్వారానే అప్‌డేటెడ్‌గా ఉండగలమని ఆయన తోటి దర్శకులకు, రచయితలకు సూచించారు. అహాన్ని పక్కన పెట్టి ఈ కొత్త తరహా మేకింగ్‌పై పరిశోధన చేయాలని ఆయన కోరారు.  కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! వర్మ కొత్త సినిమా -సిండికేట్- కథాంశం కూడా చాలా ఆసక్తికరంగా ఉండబోతోంది. ఇది భారతదేశ ఉనికికే ముప్పు తెచ్చే ఒక అత్యంత శక్తివంతమైన , క్రూరమైన సంస్థ గురించి సాగే కథ. ఇందులో ఎలాంటి దెయ్యాలు లేదా అతీంద్రియ శక్తులు ఉండవు. కానీ మనుషుల మెదడులో ఉండే భయంకరమైన ఆలోచనలు, వారు చేసే ఘోరాలు చూస్తే ఇది ఒక హారర్ సినిమా చూసిన అనుభూతిని కలిగిస్తుందని వర్మ వివరించారు. -దురంధర్ 2- తర్వాత మొదలైన కొత్త సినిమా యుగానికి ఈ చిత్రం సరైన ఆరంభం అవుతుందని ఆయన నమ్ముతున్నారు.ాశ్రీంశీ =ఘుం - నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి ఇంతకాలం తన సినిమాలకు హాలీవుడ్ క్లాసిక్ చిత్రాలే బెంచ్‌మార్క్ అని వర్మ నిజాయితీగా అంగీకరించారు. -రంగీలా-కు ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్, -రాత్-కు ఎక్సార్సిస్ట్, -సత్య-, -సర్కార్- వంటి చిత్రాలకు గాడ్‌ఫాదర్ స్ఫూర్తి అని ఆయన వెల్లడించారు. కానీ ఇప్పుడు -దురంధర్ 2- చూశాక తన పాత సినిమాలన్నీ ఏమాత్రం పనికిరానివిగా అనిపిస్తున్నాయని వర్మ వ్యాఖ్యానించారు. ఈ చిత్రం మేకింగ్, క్రాఫ్ట్, స్టోరీ టెల్లింగ్‌లో గాడ్‌ఫాదర్‌కే -గాడ్‌ఫాదర్- లాంటిదని ఆయన ఆకాశానికెత్తేశారు. పాపం ప్రతాప్ కాదు.. పాపం తిరువీర్ మొత్తానికి ఆదిత్య ధర్‌తో ఏర్పడిన ఆన్‌లైన్ స్నేహం వర్మను ఒక -మారిన మనిషి-గా మార్చేసింది. గతేడాది డిసెంబర్ నుంచి వీరిద్దరి మధ్య మొదలైన ఈ అనుబంధం ఇప్పుడు కొత్త తరహా సినిమాలకు బాటలు వేస్తోంది. ఇప్పటివరకు తాను నమ్మిన పాత సూత్రాలన్నింటినీ పక్కన పెట్టేసి, ఆధునిక మేకింగ్ శైలికి అనుగుణంగా తనను తాను మార్చుకోవాలని వర్మ తీసుకున్న నిర్ణయం ఆయనలోని కొత్త తపనను చాటిచెబుతోంది. ఈ క్రమంలో -సిండికేట్- సినిమాతో వర్మ మళ్ళీ తన పూర్వవైభవాన్ని అందుకుంటారో లేదో చూడాలి.



# దిశా పటానీ అందాలకు సోషల్ మీడియాలో క్రేజ్.. ఫ్యాన్స్ ఫిదా

వరుణ్ తేజ్ నటించిన 'లోఫర్' సినిమాతో దిశా పటానీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది.

బాలీవుడ్ హాట్ బ్యూటీ దిశా పటానీ తన గ్లామరస్ లుక్స్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. తెలుగులో 'లోఫర్' సినిమాతో ఎంట్రీ ఇచ్చి, రీసెంట్‌గా 'కల్కి 2898ాణ'లో ప్రభాస్ సరసన మెరిసిన ఈ భామ, అటు సినిమాలతోనూ ఇటు హాట్ ఫోటోషూట్‌లతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా దిశా పోస్ట్ చేసిన మైండ్ బ్లాక్ అయ్యే పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. ఆమె అందచందాలకు నెటిజన్లు ఫిదా అవుతూ లైకులు, కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం .. పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీాూఃజవతీఅంవఎవత్ టాలీవుడ్ ఎంట్రీ నుండి పాన్ ఇండియా స్టార్ వరకు : వరుణ్ తేజ్ నటించిన 'లోఫర్' సినిమాతో దిశా పటానీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన క్యూట్ అండ్ హాట్ లుక్స్‌తో కుర్రాళ్ల మనసు దోచుకుంది. ఆ తర్వాత బాలీవుడ్‌లో వరుస అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఇక పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ సరసన 'కల్కి 2898ాణ'లో నటించి మరోసారి టాలీవుడ్ వెండితెరపై మెరిసింది.ఇక సూర్య కంగువ మూవీ లో నటించి మెప్పించింది.ఇక గ్లోబల్ లెవల్ ప్రాజెక్టుల్లో భాగమవుతూ తన క్రేజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తోంది. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? సోషల్ మీడియాలో గ్లామర్ విందు: దిశా పటానీకి సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. ఎప్పటికప్పుడు తన ఫిట్‌నెస్ వీడియోలను, గ్లామరస్ ఫోటోలను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోల్లో మెరిసే డ్రెస్ వేసుకుని, తన ఎద అందాలతో కుర్రాళ్లకు మెంటలెక్కించేలా స్టిల్స్ ఇచ్చింది. ఈ ఫోటోలు చూసిన వారెవరైనా దిశా అందానికి దాసోహం అనాల్సిందే. నెట్టింట మంటలు పుట్టించడంలో ఈమె రూటే సెపరేట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్.. స్పెషల్ షోలతో బిజీ: కేవలం సినిమాలే కాకుండా, దిశా పటానీ టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ కోట్లు గడిస్తోంది. ఫిట్‌నెస్ ఫ్రీక్ కావడంతో స్పోర్ట్స్ వేర్ మరియు ఫ్యాషన్ బ్రాండ్ల ప్రకటనల్లో ఈమెకు డిమాండ్ ఎక్కువగా ఉంది. అలాగే పలు స్పెషల్ షోలు, ఈవెంట్లలో తన డాన్స్ పర్ఫార్మెన్స్‌తో స్టేజ్‌పై నిప్పులు చెరుగుతుంది. ఇక బాలీవుడ్ టాప్ హీరోల సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు గ్లామర్ షోతో తన పాపులారిటీ తగ్గకుండా జాగ్రత్త పడుతోంది. నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి మొత్తానికి దిశా పటానీ అటు వెండితెరపై, ఇటు సోషల్ మీడియాలోనూ తన హవా కొనసాగిస్తోంది. నటనతో పాటు తన పర్ఫెక్ట్ ఫిజిక్‌తో యూత్ ఐకాన్‌గా మారింది. ప్రస్తుతం చేతిలో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులు ఉన్న ఈ భామ, రాబోయే రోజుల్లో ఇంకెన్ని రికార్డులు సృష్టిస్తుందో చూడాలి. ఇక ఏదేమైనా దిశా పటానీ అప్‌డేట్ వచ్చిందంటే చాలు, నెటిజన్లు ఆ ఫోటోలపై ఒక లుక్కేయకుండా ఉండలేరు. ఈ బాలీవుడ్ భామ అందాలకు ఫిదా అవ్వని వారుండరంటే అతిశయోక్తి కాదు!

# నెగెటివ్ మనుషులకు దూరంగా ఉండండి: చిరంజీవి



ఏదైనా విషయాన్ని పాజిటివ్ గా చూడటం లేదా నెగెటివ్ గా చూడటం.. ఈ రెండిటి మధ్యా సన్నని లైన్ అడ్డు ఉంటుంది. పాజిటివిటీ ఉన్న చోట ప్రతిదీ సక్సెస్ గా మారుతుంది. అందుకే చాలా మంది నెగెటివిటీని దరి చేరనివ్వరు. ఈ జాబితాలో మెగాస్టార్ చిరంజీవి కూడా ఉన్నారు. మెగాస్టార్ తన జీవితానుభవాల నుండి నెగెటివిటీ పాజిటివిటీ గురించి అందించిన ఈ విలువైన సందేశం అందరినీ ఆకట్టుకుంటోంది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనుకునే ప్రతి ఒక్కరికీ సానుకూల దృక్పథం చాలా అవసరమని మెగాస్టార్ చిరంజీవి ఓ సందర్భంలో పేర్కొన్నారు. ముఖ్యంగా కెరీర్ ప్రారంభ దశలో ఉన్నప్పుడు మన చుట్టూ ఉండేవారు మనల్ని ప్రోత్సహించేలా ఉండాలే తప్ప నిరుత్సాహపరిచేలా ఉండకూడదని ఆయన సూచించారు. మద్రాసు - పాండి బజార్ లో తాను ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని ఉదాహరణగా చూపుతూ.. నెగటివ్ ఆలోచనలు ఉన్న వ్యక్తుల వల్ల మనలోని ఆత్మవిశ్వాసం ఏ విధంగా దెబ్బతింటుందో వివరించారు. పాత సిద్ధాంతాలు చచ్చాయి.. వాటినే పట్టుకుంటే అంతమే: ఆర్జీవీ 1977లో సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న రోజుల్లో మద్రాసులోని పాండీ బజార్‌లో జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకున్నారు. అక్కడ కొందరు వ్యక్తులు తన రూపాన్ని, ముక్కును చూసి --వీడు హీరో అయిపోతాడంట.. వీడి మొహం చూడు-- అని వెటకారంగా మాట్లాడటం తనను ఎంతో కలిచివేసిందని చెప్పారు. ఉత్సాహంగా వెళ్లిన తాను ఆ నెగటివ్ మాటల వల్ల తీవ్రమైన నిరాశకు లోనై ఎంతో డల్ అయిపోయి రూమ్ కి తిరిగి వచ్చానని ఆవేదన వ్యక్తం చేశారు. మనం ఎదిగే క్రమంలో చాలా సున్నితంగా మానసిక సంఘర్షణతో ఉంటామని.. అటువంటి సమయంలో ఎప్పుడూ పాజిటివ్ వాతావరణంలోనే ఉండాలని చిరంజీవి హితవు పలికారు. ఫ్రస్ట్రేషన్‌లో ఉండే నెగెటివ్ వ్యక్తుల దగ్గరకు వెళ్తే మనలోని శక్తి సన్నగిల్లుతుందని ఆయన హెచ్చరించారు. అందుకే ఆ రోజు ఆ సంఘటన తర్వాత తాను మళ్ళీ ఎప్పుడూ పాండీ బజార్ వైపు వెళ్లలేదని.. తన చుట్టూ ఎప్పుడూ సానుకూలత ఉండేలా జాగ్రత్త పడ్డానని తెలిపారు. బ్యాండ్ మేళం రిజల్ట్.. కోన వెంకట్ ఏమంటారో మరి? ఈ విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా ఆయన రెండు అద్భుతమైన ఉదాహరణలతో వివరించారు. ఇల్లు కట్టేటప్పుడు స్లాబ్ వేసిన వెంటనే వర్షం పడితే అది ఎలా నిరుపయోగం అవుతుందో.. అలాగే పాలు పెరుగుగా తోడుకుంటున్న సమయంలో ఒక్క చుక్క నిమ్మరసం పడితే ఎలా విరిగిపోతాయో చిరు లైవ్ ఎగ్జాంపుల్స్ చెప్పారు. కానీ స్లాబ్ ఆరిన తర్వాత నీరు పడినా, పాలు పెరుగుగా మారిన తర్వాత నిమ్మకాయ కలిపినా అవి మేలే చేస్తాయి. అంటే.. మనం ఇంకా నిలదొక్కుకుంటున్న సమయంలో వచ్చే విమర్శలు మన భవిష్యత్తును దెబ్బతీస్తాయని ఆయన విశ్లేషించారు. కియరా లుక్‌కి అనన్య అసూయ చూసారా! ప్రతికూల పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకోవడం వల్లే తనకు ఈ స్థాయి మానసిక స్థైర్యం వచ్చిందని చిరంజీవి స్పష్టం చేశారు. నెగటివిటీకి దూరంగా ఉంటూ.. కేవలం లక్ష్యం వైపు దృష్టి సారించడం ద్వారానే విజయం సాధ్యమవుతుందని చిరు సందేశాన్ని ఇచ్చారు. నిరంతరం మనల్ని మనం ప్రోత్సహించుకుంటూ.. సానుకూల మనుషుల మధ్య ఉంటేనే అనుకున్నది సాధించగలమని ఈ వీడియో ద్వారా అతడు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవిలో ఉండే పాజిటివిటీ ఆయన అభిమానులతో పాటు ప్రజలందరిలో పాజిటివ్ ఎనర్జీని నింపుతుంది. మెగాస్టార్ చిరంజీలో ఈ పాజిటివిటీని నింపినది ఆధ్యాత్మికత. అన్ని కష్ట సమయాల్లోనూ తనను ఆంజనేయస్వామి తనను ఆదుకున్నారని చెబుతుంటారు. తనకు ఏ కష్టం వచ్చినా ఆంజనేయుడికి చెప్పుకుంటానని చిరు చాలా సందర్భాల్లో చెప్పారు.

# ఫ్లాప్స్ తర్వాత వరుణ్ తేజ్ బిగ్ రిస్క్! చెల్లితో కలిసి కొత్త గేమ్ ప్లాన్



మెగా ఫ్యామిలీ నుంచి మరో ఆసక్తికరమైన కాంబినేషన్ రాబోతుంది. అయితే ఈ సారి కాంబినేషన్ హీరో-నిర్మాతగా అది కూడా చెల్లీ అన్న కలిసి. మెగా డాటర్ నిహారిక కొణిదెల- వరుణ్ తేజ్ ప్రాజెక్ట్ ఇప్పటికే ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. అన్నా చెల్లెళ్లుగా వ్యక్తిగతంగా ఉన్న బంధం ఇప్పుడు ప్రొఫెషనల్‌గా కూడా రూపుదిద్దుకోవడం ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మెగా ఫ్యాన్స్‌కు ఇది కేవలం మరో సినిమా కాదు, ఒక ఫ్యామిలీ కలయికగా భావించే అవకాశముంది. అందుకే ఈ సినిమాపై అంచనాలు గణనీయంగా పెరుగుతున్నాయి. వాలీబాల్ నేపథ్యంలో. ఈ సినిమాను వాలీబాల్ నేపథ్యంతో తెరకెక్కించనున్నట్లు సమాచారం. టాలీవుడ్‌లో స్పోర్ట్స్ డ్రామాలు అరుదుగా వస్తుంటాయి. వచ్చినప్పుడు కూడా అవి కంటెంట్ బలంపై ఆధారపడి నిలబడాలి. ఈ నేపథ్యంలో వాలీబాల్ లాంటి టీమ్ గేమ్‌ను కథకు కేంద్రంగా ఎంచుకోవడం ఆసక్తికరం. స్పోర్ట్స్ డ్రామాల్లో సాధారణంగా కనిపించే ఎమోషన్, టీమ్ స్పిరిట్ లాంటి అంశాలను కొత్తగా ప్రెజెంట్ చేయగలిగితే, ఈ సినిమా ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉంది. యదు వంశీ దర్శకత్వంలో. ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహిస్తున్న యదు వంశీ ఇప్పటికే నిహారిక బ్యానర్ లోనే కమిటీ కుర్రోళ్ళుతో తన స్టోరీటెల్లింగ్ శైలిని నిరూపించుకున్నాడు. ఆ సినిమాలో యూత్ ఎమోషన్స్ ను సహజంగా చూపించిన విధానం మంచి స్పందన తెచ్చుకుంది. అదే టీమ్ ఇప్పుడు మరోసారి కలిసి పనిచేయడం ఈ ప్రాజెక్ట్‌కు అదనపు బలాన్ని చేకూర్చుతుంది. ఒకసారి సక్సెస్ అయిన కాంబినేషన్ మళ్లీ రావడం వల్ల, కథనం మరియు ట్రీట్‌మెంట్ విషయంలో ఒక స్థిరత్వం ఉండే అవకాశముంది. ప్రయోగాలు చేస్తున్న వరుణ్ మరోవైపు, వరుణ్ తేజ్ తన కెరీర్‌లో విభిన్న జానర్లను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నాడు. కమర్షియల్, యాక్షన్, ప్రయోగాత్మక సినిమాల మధ్య కెరీర్ ను బ్యాలెన్స్ చేస్తూ తనకు ప్రత్యేక ఇమేజ్ ఏర్పరచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. వాలీబాల్ నేపథ్యంలోని ఈ స్పోర్ట్స్ డ్రామా అతని కెరీర్‌లో మరో కొత్త దిశగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్యారెక్టర్ డైనమిక్స్ లాంటి అంశాలు అతనికి నటుడిగా మరింత స్కోప్ ఇవ్వవచ్చు. గత కొన్ని సినిమాలుగా వరుణ్ వరుస ఫ్లాపులను ఎదుర్కొంటున్నాడు. ఈ మొత్తం ప్రాజెక్ట్‌కు కేంద్రంగా నిలుస్తోంది పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్. నిహారిక ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ బ్యానర్, కేవలం కమర్షియల్ ఫార్ములాలకే పరిమితం కాకుండా కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధించే దిశగా అడుగులేస్తోంది. కమిటీ కుర్రోళ్లు సక్సెస్ తో ఇప్పటికే ఒక బలమైన ప్రారంభాన్ని అందుకున్న ఈ సంస్థ, ఇప్పుడు వరుసగా కొత్త కాన్సెప్ట్‌లను ఎంపిక చేసుకుంటూ బ్రాండ్‌గా ఎదగడానికి ప్రయత్నిస్తోంది. మొత్తంగా చూస్తే, మెగా ఫ్యామిలీ కాంబినేషన్, స్పోర్ట్స్ డ్రామా కాన్సెప్ట్, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ రిపీట్, వరుణ్ తేజ్ కెరీర్‌లో కొత్త ప్రయోగం, అలాగే కంటెంట్ ఓరియెంటెడ్ ఇవన్నీ కలిపి ఈ ప్రాజెక్ట్‌ను రాబోయే రోజుల్లో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రానున్న నేపథ్యంలో, అంచనాలు మరింత పెరగడం ఖాయం.

Ho no:LIG-32,, Ph No:- 9247842354, 9059207979,near water tank, Bharat Nagar colony, moosapet, Hyderabad, pin code 500018.